జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 02 అక్టోబర్ 2025 పేజీలు : 14


2 లో..



## బోనమెత్తి... దుర్గమ్మ కు మొక్కులిడిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

# నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించిన శాసనసభ్యులు జయవీర్ రెడ్డి



నాగార్జునసాగర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా ప్రవాహం వస్తున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,బుధవారము నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,ప్రాజెక్ట్ అధికారులతో కలిసి నాగార్జునసాగర్ డ్యాం ను పరిశీలించి ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఎంత నీరు వస్తుందని ప్రాజెక్టు నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు,అలాగే ప్రాజెక్టుకు ఎలాంటి భద్రత చర్యలు చేపట్టారని అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఆయన పరిశీలించిన ప్రాంతాలు నాగార్జునసాగర్ ప్రధాన డ్యాము,గ్యాలరీ,జల విద్యుత్ కేంద్రం ను పరిశీలించారు.





## చిట్యాలలో...... కన్నుల పండుగగా రథోత్సవం

ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారి దర్శనం

చిట్యాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):

చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరుగుచున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, నీలిరంగు వస్త్రంలో కొలువు తీరారు.

వార్త 2లో

## కీతవారిగూడెం గ్రామ వాసి గ్రూప్ 2 ఎంపిక

గరిడేపల్లి,అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ) :



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామ వాసి గుండు అనిల్ కుమార్ ఇటీవల విడుదల అయిన గ్రూప్ 2ఫలితాలలో 301 వ ర్యాంక్ సాధించి తెలంగాణ సెక్రటేరియట్ లో ఏఎస్ఓ గా సెలెక్ట్ అయ్యాడు. కాగా అనిల్ ఇంటర్మీడియట్ , సిఏ లో కూడా జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్ సాధించగా 2018, లో టిఎస్ జెన్కో, టిఎస్ఎన్పిడిఎల్ లో ఎంపిక అయి పులిచింతలలోని జెన్కో పవర్ హౌస్ లో జెఏఓ గా విధులు నిర్వహిస్తున్నాడు.

## దసరా పండుగ సందర్భంగా వైన్ షాప్‌ల వద్ద భారీగా మద్యం ప్రియులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి ): గాంధీ జయంతి అక్టోబర్ రెండో తారీకు రావడం, అదే రోజు తెలంగాణలో అతి పెద్ద పండుగ విజయదశమి ( దసరా) రావడంతో ఒకరోజు ముందుగా చికెన్ సెంటర్, వైన్ షాప్ ల వద్ద మద్యం ప్రియులు భారీగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 2న గాంధీ జయంతి పండుగ ఉండడంతో మద్యం ప్రియులకు ఒక్కసారిగా భారీ షాక్ తగిలింది. గాంధీ జయంతి వేడుకలు జరుగుతాయా.. లేదా విజయదశమి దసరా వేడుకలు వేచి చూడాల్సిందే.....






2 లో..

## నది పుష్కర ఘాట్ల వద్ద ప్రమాదాలు జరిగే ప్రాంతాల పరిశీలన

# నది పుష్కర ఘాట్ల వద్ద ప్రమాదాలు జరిగే ప్రాంతాల పరిశీలన

## కృష్ణానది వద్ద భద్రతా చర్యలు చేపట్టిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**నాగార్జునసాగర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ డ్యాం వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారము మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,పైలన్ కాలనీలో ఉన్న పుష్కర ఘాట్ల వద్ద భద్రత చర్యలను పరిశీలించారు,పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో నాగార్జునసాగర్ కు





వస్తున్న నేపథ్యంలో మంగళవారము హనుమాన్ ఘాట్ వద్ద విద్యార్థి గల్లంతైన సంగతి పాఠకులకు విధితమే ప్రమాదాలు జరగకుండా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలనే నేపథ్యంలో పోలీసు బృందంతో ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించారు,ప్రస్తుతం ప్రాజెక్టు గేట్ల ద్వారా దాదాపు 5 లక్షల పైన క్యూసెక్కుల వరద నీరు విడుదల అవుతూ ఉండటంతో కృష్ణా నది పరివాహక ప్రాంతాలు అదే విధంగా పుష్కర ఘాట్ల వద్దకు ప్రజలు, పర్యాటకులు వస్తూ ఉండటం వారు తరచూ ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉండటంతో మిర్యాలగూడ డి.ఎస్.పి.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య ,తిరుమలగిరి ఎస్ఐ వీరశేఖర్,పెద్దవూర ఎస్ఐ ప్రసాద్, నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు,రెవెన్యూ అధికారి అనిల్ తో కలిసి సంబంధిత ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు.శివాలయం పుష్కర్ ఘాట్ వద్ద గేట్లను మూసివేయాలని,ప్రమాద కరంగా ఉన్న ఓపెన్ స్థలాల్లో పెద్ద మొత్తంలో ముళ్ళకంచవేసి పర్యాటకులు ఎవరిని అటువైపు వెళ్లకుండా చూసేలా చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ఆదేశించారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ రమేష్ జి

**నాగార్జునసాగర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

దసరా మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రులలో భాగంగా బుధవారము మాజీ కౌన్సిలర్ ఉద్యమ నాయకులు హిరేకర్ రమేష్ జి,కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో ప్రజలందరికీ కూడా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించినట్లుగా ఆయన తెలిపారు.ఈ ఏడాది బతుకమ్మ మహోత్సవాలను కూడా ఆడంబరంగా నిర్వహిం చామని తెలంగాణ ఆడపడుచులందరూ కూడా సాంప్రదాయ పద్ధతిలో దసరా పండుగను నిర్వహించుకున్నట్లు ఆయన తెలిపారు.



# చిట్యాలలో...... కన్నుల పండుగగా రథోత్సవం

## ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

## మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారి దర్శనం

**చిట్యాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరుగుచున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, నీలిరంగు వస్త్రంలో కొలువు తీరారు. పాయసం, మినప గారెలు ప్రసాదంగా సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మెన్ ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, సాయిలు, నిఖిల్ పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ స్వాగతం పలికి సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం అందించారు. అనంతరం కొనసాగిన రథోత్సవంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డైరెక్టర్లు, వనమా వెంకటేశ్వర్లు నృత్యం చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్, కాటం వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పందిరి రమేష్, ఏర్పుల పరమేష్, గుడిపాటి లక్ష్మీనరసయ్య, రంగా వెంకటేశ్వర్లు, కోనేటి ఎల్లయ్య, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, బొబ్బల రాంరెడ్డి కొసనం అశోక్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బెల్లి సత్తయ్య, పోల భాషయ్య, సంత్ సింగ్, జగిని వెంకన్న, పుల్లెంల కోటయ్య, మారగోని రమేష్, పంతంగి వెంకన్న గౌడ్, వరకాంతం భాస్కర్ రెడ్డి, కొల్లోజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలలో చివరి రోజు గురువారం కనకదుర్గ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. దసరా పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్నందున తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

# బోనమెత్తి... దుర్గమ్మ కు మొక్కులిడిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## పలుచోట్ల నవరాత్రి వేడుకలలో ఎమ్మెల్యే సందడి

**మిర్యాలగూడ, అక్టోబర్ 01,( ప్రజాజ్యోతి ):**



దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజైన బుధవారం పలుచోట్ల ఏర్పాటుచేసిన ఉత్సవాలలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొని సందడి చేశారు. ఎమ్మెల్యే భక్తులతో కలిసి స్వయంగా బోనం ఎత్తి మేళ తాళాలు,కోలాట ముత్యాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు. దుర్గామాత కరుణాకటాక్ష వీక్షణాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి: మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి



**తుంగతుర్తి, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో పాటు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీలు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, పసుల అశోక్ యాదవ్, చింతకుంట్ల హరీష్ ,బొంకూరి నాగయ్య, బొంకూరు జలంధర్, మరికంటి అశోక్, సుమన్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం



**అనంతగిరి అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి ):**

అనంతగిరి మండల కేంద్రంలో అమీనాబాద్ గ్రామం ఎస్ సి కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ముసుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని భక్తులకు అన్నదానం నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతం అని వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, శ్రీనివాసరావు,నాగేశ్వరరావు, మీసాల, రోజా, నాగరాజు, ఖాసీం, రంజిత్ , ఉపేందర్, గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి..తహసిల్దార్ దయానందం

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు





**ూతుంగతుర్తి, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

త్వరలో జరగనున్న ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం అధికారుల ను ఆదేశించారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారి శేషు కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి తాహాసిల్దార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గం లో...సంస్థాన్ నారాయణపురం జడ్పిటిసి సిపిఐ కి..!?

**అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్..!?**

**పూర్వ వైభవం కోసం సిపిఐ ప్రయత్నం**


**రెండు జెడ్పిటిసిలు, రెండు ఎంపీపీలు కోరుతున్న సిపిఐ**

**ప్రతి మండలంలో ఎంపీటీసీలు, సర్పంచులు కావాల్సిందే**

**ఎన్నికల పొత్తులో పదవులు అడుగునున్న సిపిఐ**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ పార్టీ తన పట్టును నిలుపుకొని పూర్వవైభవాన్ని సాధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల పొత్తులో మునుగోడు నియోజకవర్గంలో రెండు జెడ్పిటిసిలు, రెండు ఎంపీపీ పదవులతో పాటు ప్రతి మండలంలో ఎంపీటీసీలు, సర్పంచులను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ముందు ప్రతిపాదనలు పెట్టడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. అందులో సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసి స్థానాన్ని సిపిఐ కోరుకుంటున్నట్లుగా తెలుస్తుంది. ఆ పార్టీకి సిట్టింగ్ ఎంపీటీసీగా ఉన్న బచ్చనగోని గాలయ్య యాదవ్ ను జెడ్పీటీసీ అభ్యర్థిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. అందుకే ఈ జెడ్పిటిసి స్థానం కోసం సిపిఐ పట్టుబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల పొత్తులపై పదవుల చర్చలు చేయడానికి రెండు పార్టీలు సిద్ధమైనట్లుగా తెలుస్తున్నది. ఈ పొత్తులపై త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బృందం చర్చించి పొత్తులు ఖరారు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకోసం సిపిఐ పార్టీ పోటీ చేసే స్థానాలను ఖరారు చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు, మర్రి గూడెం, నాంపల్లి ,గట్టుప్పల్, చౌటుప్పల్ కలిపి 7 మండలాలు ఉన్నాయి. అందులో సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు మండలాల నుంచి రెండు జెడ్పీటీసీలు, రెండు ఎంపీపీ పదవులను సిపిఐ పార్టీ కోరనున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి మండలంలో ఒక సిట్టింగ్ ఎంపీటీసీ స్థానాలు సిపిఐ పార్టీ కి ఉన్నాయి. సిట్టింగ్ ఎంపీటీసీ స్థానాలతో పాటు అదనంగా మరికొన్ని ఎంపీటీసీలు, సర్పంచులు వార్డు సభ్యుల వరకు తీసుకొని పోటీ చేయడానికి సిపిఐ పార్టీ సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో నాలుగు ఎంపీటీసీలు, 8 సర్పంచ్ స్థానాలను తీసుకోవడానికి సిపిఐ పార్టీ పట్టు పట్టనున్నట్లుగా తెలుస్తుంది. నారాయణపురం మండలంలో సిపిఐ పార్టీకి పట్టున్న గ్రామాలలో పోటీ చేయాలని నిర్ణయించుకొని అభ్యర్థులను కూడా సిద్ధం చేసినట్లుగా ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రతిపాదనలతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో చర్చించడానికి సిద్ధమైనట్టుగా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ ఎన్నికల పొత్తులు పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీ పదవిని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబెట్టింది. గతంలో మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి పటిష్టమైన కార్యకర్తల బలం, బలగం ఉండేది. ప్రతి మండలంలో సర్పంచులు ఎంపీపీలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు గెలిచిన అనుభవము ఉన్నది. మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా సిపిఐ పార్టీ నుంచి ఐదుసార్లు గెలుపొందిన అనుభవం ఉన్నది. నల్లగొండ నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన అనుభవం ఉన్నది. ఒకప్పుడు మునుగోడు నియోజకవర్గంలో పటిష్టంగా ఉన్న సిపిఐ పార్టీ మళ్లీ పూర్వ వైభవం దక్కించుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీతో కొనసాగే చర్చలలో సిపిఐ పార్టీకి ఎన్ని జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచ్ ల సీట్లు దక్కుతాయో త్వరలోనే తేలి పోనున్నది.



# జిల్లా ఎస్టియు నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## -జిల్లా అధ్యక్షులుగా బంధం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పాలూరి అంజయ్య,

**హుజూర్ నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**





సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు నివ్వాలని, సిపిఎస్ రద్దు తో సహా అన్ని ఆర్థికపరమైన డిమాండ్లను పరిష్కరించి వేతన సవరణ చేపట్టాలని ఎస్ టి యు రాష్ట్ర పరిశీలకులు కొనకంచి వీర రాఘవులు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ ఎస్ టి యు భవన్ లో ఏర్పాటుచేసిన సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సూర్యాపేట జిల్లా ఎస్టియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బంధం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పాలూరి అంజయ్య, ఆర్థిక కార్యదర్శిగా నేలపట్ల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు వీర రాఘవులు ప్రకటించారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా బి రామచంద్రారెడ్డి, రాంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా టి భాస్కరరావు, బూర వెంకటేశ్వర్లు, భూక్య చందూలాల్, గుండు ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా కీత శ్రీనివాసరావు, భూక్య రూప్లానాయక్, నందిపాటి సైదులు, షేక్ మాభాష, కంచుగంటి వెంకటేశ్వర్లు, అనంతు రామారావు, బి పవన్, మహిళా ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటరమణ, వలిశెట్టి రాణి, కార్యదర్శులుగా మోదుగు రంగారెడ్డి, నుస్రత్ జహాన్, స్వర్ణలత, నేలపట్ల కల్పన, కోటగిరి శివయ్య, పిల్లుట్ల రామ్మూర్తి, బెజవాడ శ్రీనివాస్ సాంస్కృతిక కార్యదర్శిగా తంగెళ్ళపల్లి లోకేష్, మంజునాథ్, ఆర్థిక సంఘం సభ్యులుగా కొండ వీరబాబు, రామిశెట్టి వీరనారాయణ,కందుల యశోధర తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, సింగిరికొండ ఉపేందర్, కె వెంకటేశ్వరరావు, పిట్టల నాగేశ్వరరావు, చేపూరి నరసింహ రావు, జయరాం, టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు అభివృద్ధి ఉన్నత విద్యతోనే సాధ్యం

## గిరిజన బిడ్డలు ఎంబిబిఎస్ సీటు: అభినందించిన తండావాసులు

**తుంగతుర్తి, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

ప్రతిభకు పేదరికం అడ్డు రాదని నిరూపించారు గిరిజన బిడ్డలు. తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాకు చెందిన గుగులోతు శంకర్ కుమార్తె నందిని, గుగులోతు రాజు కుమారుడు వెంకటేష్ లకు ఎంబిబిఎస్ లో సీటు దక్కింది. ఈ సందర్భంగా తండవాసులు రామకృష్ణ ఆ బిడ్డలను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఈ గిరిజన బిడ్డలు నేటి యువతకు ఆదర్శమని, గిరిజనుల అభివృద్ధి ఉన్నత విద్యతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్ణ,పులానే, హేమ శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

## వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ టౌన్,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం భక్తులు పెద్ద ఎత్తున



తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాసుర మర్దిని దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## మహా అన్న ప్రసాదం పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్ఐ ముత్తయ్య





**నాగార్జునసాగర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)**

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్ నవరాత్రు ఉత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు,పైలాన్ ఎస్బిఐ బ్యాంకు కాలనీలోని గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, బుధవారముమధ్యాహ్నం గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య పాల్గొన్నారు,అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు స్థానిక ఏస్ఐ ని సాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం దాతలు కోడా కోదండరావు అప్పల నరసమ్మ,దంపతులు నిర్వహించగా అమ్మవారి విగ్రము దాతలు మైలపల్లి తాతారావు శివపార్వతుల దంపతులు ఉన్నారు,మిగతా వారు ఆయా దాతలుగ వున్నారు,ఈ కార్యక్రమంలో గంగపుత్ర యూత్ కమిటీ సభ్యుల బృందం,కే అప్పలరాజు,కే రమణ,కే దేవుడు,కే ముసలయ్య,కే ధనరాజు,కే శ్రీను,కే అప్పలరాజు,కే అప్పారావు,యం తాతారావు,పి కాశేరావు,కే నవరాజు,కే మల్లికార్జున,కే రంగా,కే శ్రీను,బి గురవయ్య కే నాగరావు,యం బంగారిచిట్టి,యస్ రాము,జి తరుణ్,కే తాతారావు,జి కాశేరావు కే బంగారి,తదితరులు,వున్నారు.

## ఆలయానికి వంట సామాగ్రి అందజేత

హుజూర్ నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానానికి నర్సాయి గూడెం గ్రామానికి చెందిన ఊదల గణేష్ దేవాలయానికి సుమారు రూ 11316/ విలువ గల వంట సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ధర్మకర్తలు కార్య నిర్మాణ అధికారి ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**హాలియా,అక్టోబర్1(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో హాలియాలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి అన్ని గ్రామాల క్రికెట్ టీములు పోటీల్లో పాల్గొన్నాయి. అనంతరం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి స్నేహభావానికి ఉపయోగపడతాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 1 లక్ష రెండవ బహుమతి రూ. 70వేలు మూడో బహుమతి రూ. 50వేలు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి,అనుముల శ్రీనివాసరెడ్డి,బుచ్చి రెడ్డి,ఆంగోతు భగవాన్ నాయక్,కాకునూరి నారాయణ గౌడ్,మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,యడవల్లి వల్లభ్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,గడ్డంపల్లి వినయ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్,నాగరాజు యాదవ్ గుర్రం అమరేందర్ రెడ్డి ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పాల బిల్లును తన స్వంతా డబ్బులను పంపిని చేసిన చైర్మన్.

**రాజాపేట, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**

రాజాపేట మండల పరిధిలోని సోమవారం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం కు మదర్ డైరీ పాడి రైతులకు పాల బిల్లు పెండింగ్లో ఉన్నందున. అ సంఘం చైర్మన్ 240000/- ల రూపాయలు శీలం శ్రీనివాస్ రెడ్డి తమ సొంత డబ్బులను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పాడి రైతులకు సమయానికి బిల్లులు రాకపోవడంతో దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని. వారి ఖర్చులకు నిమిత్తం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తమకు డబ్బులు సొంత నిధులతో ఇచ్చినందుకు పాడి రైతులు శీలం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారి దర్శనం

**హుజూర్ నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**



శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మహిషాసుర మర్దిని అలంకార రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయప్రధాన అర్చకులు నరగిరినాధుని నరసింహచార్యులు అమ్మవారిని ఉద్దేశించి మాట్లాడుతూ ముక్కోటి దేవతల వేడుకోళ్లను ఆలకించి వారి ఆయుధ తేజస్సును గ్రహించి శక్తి స్వరూపిణిగా ఆవిర్భవించి మహిషాసురడనే రాక్షసుని సంహారించిందని హిమవంతుని కానుకగా సింహవాహనాన్ని అధిష్టించి రాక్షసగణాలైనా చిచ్చుకుడు చామరుడు ఉదగ్రుడు బిడాలుడు మొదలైనవారిని దునుమాడినట్లు దేవి మహత్యంలో చెబుతారు అట్టి మహిషాసురమర్దిని అవతారంలో సర్వాయుతపాణిగా క్షేత్రప్రస్థాన అధిష్టానదేవత ఐన అమ్మవారిని దర్శించుకుంటే దుర్మార్గం వైపునుంచి మనలను సన్మార్గంవైపు నడిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆలయ నిర్వహకులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు అర్చకస్వాములు నరగిరినాదుని రాఘవాచార్యులు పురుషోత్తంశర్మ పల్లుణశర్మ మరియు హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున దంపతులు బాచిమంచి చంద్రం నారపరాజు శేషగిరిరావు నీలిమ సతీష్ పులిచింతల సత్యనారాయణరెడ్డి బక్క మంతుల గూడెం లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ చైర్మన్ చిలువేరు నాగేశ్వరరావు నాగమణి దంపతులు చప్పిడి బిక్షం ఆకుల రాము కొట్టు రాము కామిశెట్టి కిరణ్ పచ్చిపాల మల్లికార్జున్ ఎర్రమళ్ళ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు తోమిది వేల పెన్షన్ ఇవ్వాలి

## సిఐటియు నాయకులు ఎస్.కె.బషీర్

**నాగర్జునసాగర్,అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**



55 సంవత్సరములు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వము తోమిది వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని సిఐటియు నాయకులు ఎస్ కె బషీర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ కే బషీర్ మాట్లాడుతూ 55 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులు పనిచేసే శక్తిని కోల్పోతారని వారి కుటుంబ పోషణకై ప్రభుత్వము ప్రతినెల తొమ్మిది వేల రూపాయల పెన్షన్ను మంజూరు చేసి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 53 రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ భవన నిర్మాణ కార్మికుల పరిధిలోకే వస్తారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ల ను వర్తింప చేయాలన్నారు. నిత్యం నిర్మాణ పనులలో ఉండే భవన నిర్మాణ కార్మికులు చేతి వేలిముద్రలు చెదిరిపోయి వేలిముద్రలు సరిగా పడక ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. భవననిర్మాణ కార్మికుల కుటుంబంలో వివాహము,కాన్పు జరిగిన సందర్భాలలో వెల్ఫేర్ బోర్డు నుండి 30 వేల రూపాయలు లబ్ధి పొందే వారిని ఆ మొత్తాన్ని లక్ష రూపాయలకు పెంచాలని ఆయన కోరారు,భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే గతంలో 6 లక్షల రూపాయలు వెల్ఫేర్ బోర్డు నుండి చెల్లించేవారని ఆ మొత్తాన్ని 10 లక్షల రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు పక్క దారి పడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల గోవింద్,బండారి వెంకటేశ్వర్లు బండారు రోశయ్య,బత్తుల కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ దే విజయం : సట్టు

రాజాపేట, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. బుధవారం రాజాపేట లోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికల స్థానిక ఎన్నికలపై అన్ని గ్రామ శాఖ అధ్యక్షులతో ముఖ్య నాయకులతో చర్చించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.



# మదర్ డైరీ డైరెక్టర్ కు మర్ల నాగరాజు సన్మానం.

**రాజాపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి )**

మదర్ డైరీ డైరెక్టర్ గా అఖండ విజయం సాధించిన సంధిలా భాస్కర్ గౌడ్ ను ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, ఇప్పసిద్ధులు, మరల శీను, ఎండి ఆవీదు, ఇప్ప వెంకటయ్య, గోపగాని యాదగిరి గౌడ్, వెంగళదాసు బుచ్చి లింగం లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ కృతజ్ఞతలు చెప్పారు.



# ‘మత్తు’కు బానిసైన డాక్టర్....!

## గంజాయి సేవిస్తూ ఖాకీలకు చిక్కి... కటకటాలపాలు...!!




**మిర్యాలగూడ,అక్టోబర్ 01,( ప్రజాజ్యోతి ):**

నిత్య పూజలు చేసే ఇంట పుట్టి.. పవిత్రమైన వైద్య విద్యను విదేశాలలో అభ్యసించి... అందులో నిష్ణాతుడు కావలసిన ఓ డాక్టర్... మద్యానికి, మత్తుకు అలవాటై.. స్నేహితుడితో కలిసి గంజాయి సేవిస్తూ.. ఖాకీలకు లకు చిక్కిన సంఘటన బుధవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. టూ టౌన్ సిఐ జెట్టి సోమ నరసయ్య తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు పట్టణంలో అగ్రహారానికి చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఎంబిబిఎస్ ఉక్రెయిన్ దేశంలో చదివాడు. అక్కడే మద్యం సిగరెట్లు మత్తుమందు అలవాటు పడ్డాడు. కొంతకాల క్రితం మిర్యాలగూడ పట్టణంలో గల ఓ నర్సింగ్ హెూమ్ లో డాక్టర్ గా పనిచేశాడు. ప్రస్తుతం డాక్టర్స్ కాలనీలోనే నివాసం ఉంటూ ఆన్ కాల్ మీద పనిచేస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం సొంత ఊరు ఏలూరు కి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి నుండి 250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి అందులో కొంత సేవించి, మిగిలిన గంజాయితో మిర్యాలగూడకు వచ్చాడు. మిర్యాలగూడ ప్రాంతంలో కూడా కొందరు వ్యక్తుల నుండి గంజాయిని కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న గంజాయి సేవించేందుకు తన గ్రామానికి చెందిన మిత్రుడు కనకాదండి హరి దత్త భరద్వాజ్ ను మిర్యాలగూడ కు రప్పించాడు. ఇరువురు పట్టణంలోని నిర్మానుష్య ప్రదేశంలో గంజాయి సేవించేందుకు స్కూటీలో గంజాయి పెట్టుకుని వెళుతుండగా బుధవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టూ టౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డారు. స్కూటీ లో తనిఖీ చేయగా 110 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు సి ఐ తెలిపారు. వారి వద్ద స్కూటీ తో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీన పర్చుకున్నామని, గంజాయి విక్రయించిన వారి వివరాలు తెలుసుకునేందుకు లోతుగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. కాగా ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన టూటౌన్ సిఐ సోమనర్సయ్య, ఎస్సై బి రాంబాబు, ఏఎస్ఐ కే చంద్రయ్య, కానిస్టేబుల్ ఎండి అక్బర్ బాషా, ఎం రామకృష్ణ, జి లక్ష్మయ్య, ఎం రాజశేఖర్, హెూంగార్డ్ రాంజీలను మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, జిల్లా ఎస్పీ కే శరత్ చంద్ర పవార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి: డి ఆర్ పి.




**నడిగూడెం ,అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల వ్యాప్తంగా ఉన్న 43 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు సజావుగా నిర్వహించాలని డి ఆర్ పి రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఎంపీటీసీ /జెడ్పిటిసి ఎన్నికలను పురస్కరించుకొని పిఓ,ఏపీవో లకు ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైనర్లు ట్రైనర్లుకత్తి వెంకటేశ్వర్లు, పొదిల శ్రీనివాస్, సురేష్, సి ఆర్ పి లు రామారావు, గురుస్వామి, గోవర్ధన్, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

### -కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నిడమానూరు,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం కనకదుర్గమ్మ దేవాలయంలో, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా తోమ్మిదో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కోటి దేవతల వేడుకోళ్లను ఆలకించి వారి ఆయుధ తేజస్సును గ్రహించి శక్తి స్వరూపిణిగా ఆవిర్భవించి మహిషాసురడనే రాక్షసుని సంహారించిందని హిమవంతుని కానుకగా సింహవాహనాన్ని అధిష్టించి రాక్షసగణాలైనా చిచ్చుకుడు చామరుడు ఉదగ్రుడు బిడాలుడు మొదలైనవారిని దునుమాడినట్లు దేవి మహత్యంలో చెబుతారు అట్టి మహిషాసురమర్దిని అవతారంలో సర్వాయుతపాణిగా క్షేత్రప్రస్థాన అధిష్టానదేవత ఐన అమ్మవారిని దర్శించుకుంటే దుర్మార్గం వైపునుంచి మనలను సన్మార్గంవైపు నడిపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మలు,దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఐ చర మందరాజు

**హుజూర్ నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**



అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగను ప్రజలు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని గతంలోని దసరా పండగ సందర్భంగా అల్లర్లు, గొడవలకు పాల్పడిన 35 మందిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. జడ్పిటిసి ఎంపీటీసీ ఎలెక్షన్ కోడ్ అమలులో ఉన్నందున అదేవిదంగా దసరా పండుగ రోజు మహాత్మగాంధీ జయంతి కూడా ఉన్నందున ప్రజలు అందరూ జాగ్రత్తగా నడుచుకోవాలని సూచనలు చేశారు.

# విజయదశమి సందర్భంగా షమీ పూజకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి)**

:విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం జరుగు షమీ




పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో షమీ పూజ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లో ఏర్పాటుతో పాటు షమీ పూజ నిమిత్తం జమ్మి చెట్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. క్యూ లైన్ లతోపాటు, మంచినీటి సౌకర్యం,లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీరి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్,ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,గోపారపు రాజు,మున్సిపల్ సిబ్బంది వేణు తదితరులు పాల్గొన్నారు.



# రావణాసురుని కంటే భయంకరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):రావణాసురుని కంటే భయంకరమైనది సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతమని గ్రీన్ క్లబ్ ట్రస్టు అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల రైస్ మిల్లర్స్ బిల్డింగ్ అసోసియేషన్ వద్ద 15 అడుగుల ప్లాస్టిక్ భూతాన్ని మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు దేశంలోని



మొట్టమొదటిసారిగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ నివారణ పై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రజల్లో అవగాహన కనిపించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల తో భూతాన్ని తయారుచేసి విజయదశమి సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విజయదశమి నుండి ప్లాస్టిక్ ను తరిమివేస్తామంటూ ప్రతిజ్ఞ చేసి క్లాత్ సంచులు వాడాలన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**వలిగొండ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సిబ్బంది యూనియన్ మండల అధ్యక్షుడు కొండే నర్సింహా అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి మూడునెలలుగా వేత్నాలు అందడంలేదని దసరా సందర్భముగా వేతనాలు అందాకా పస్తులు ఉండవలిసి వస్తుందని, గతంలో వేత్నాలు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిబ్బంది ధర్నా చేపట్టగా రెండు నెలల వేతనాలు అందజేస్తామని ఒక్క నెల వేతనాలు అందజేశారని అన్నారు. పంచాయతీ సిబ్బంది పట్ల అధికారులకు నిర్లక్ష్యం వీడి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ



**నాంపల్లి,అక్టోబర్,01(ప్రజా జ్యోతి):**

మండలంలోని గట్లమల్లేపల్లి లో దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు ఏశవోని శ్రీను -సంధ్య దంపతులని ఘనంగా సన్మానం చేసారు. ప్రత్యేక పూజలో సుధనబోయిన శ్రీను స్వాతి దంపతులకు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, మరుపాకుల శివ గౌడ్, మల్లేపల్లి సుధాకర్ రెడ్డి, మల్లేపల్లి కొండల్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, పచ్చిపాల శ్రీను, గంగ వెంకట్ రెడ్డి, ముక్కామల సాయి గ్రామ ప్రజలు పాల్గొని విజవంతం చేసారు.

# బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ నాజీమా సలవొద్దీన్



**భువనగిరి,అక్టోబర్ 1(ప్రజాజ్యోతి)**

భువనగిరిలో పట్టణం లోని 27వ వార్డులో సమద్ చౌరస్తా వద్ద,దసరా పండుగ సందర్బంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో స్థానిక కౌన్సిలర్ నజిమసలావుద్దీన్ పాల్గొని బతుకమ్మ,ఆట ఆడి ఆకట్టు కున్నారు,కుల మతాలకు అతీతంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా చేసుకో వడం,చాలా సంతోషంగా ఉందన్నారు.ఏ పండుగలు వచ్చిన కుల,మతాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకుంటామని అన్నారు అలాగే అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టిపిసిసి డెలిగేటెడ్ మెంబర్ తంగళ్ళపల్లి రవి కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆబెద్ అలీ,వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశసేవ లో ముందుండాలి

**-విభాగ్ బౌదిక్ ప్రముఖ్ బంటు జనార్ధన్**

**అంకతి అప్పయ్య,ఎం ఎస్ ఎన్ రాజు**

**హుజూర్ నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**



యువత చెడు వ్యసనాలకు లోనవ్వకుండా దేశ సేవలో ముందుండాలని విభాగ్ బౌదిక్ ప్రముఖ్ బంటు జనార్ధన్,అంకతి అప్పయ్య,ఎం ఎస్ ఎన్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలో ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బస్తి లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘము ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విభాగ్ బౌదిక్ ప్రముఖ్ బంటు జనార్ధన్ అంకతి అప్పయ్య,ఎం ఎస్ ఎన్ రాజు పాల్గొని మాట్లాడారూ దేశ సేవలో ఆర్ఎస్ఎస్ ముందు వరుసలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘ చాలాక్. , జిల్లా రహదారి ప్రముఖ్, ఇందిరాల.రాంబాబు నగర కార్య వాహ సముద్రాల సంతోష్, సహ కార్య వాహ రాపోలు నాగ ప్రవీణ్ నగర శారీరక్ ప్రముఖ్ చిన్నపల్లి నరసింహ నగర వ్యవస్థ ప్రముఖ్ వేముల పరంద మయ్య శాఖ కార్యవాహ చేపూరి కార్తీక్ రామాంజి రెడ్డి మాధవ చారి చల్ల సాయి గంగాధర్ సోమా అక్షయ్ బండి వేణు ఉదారి నితీష్ ఆకుల శ్రీను పవన్ ఉదారి భాను రేపాకుల కమల్ నర్సింహా రెడ్డి కొండా హరీష్ శాఖ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# ఇల్లు లేక బాత్రుమ్ జీవనం గడుపుతున్న వృద్ధురాలు



**వలిగొండ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని గోపరాజుపల్లికి చెందిన సంగిశెట్టి చిన్ననరసమ్మకు ఇల్లు లేక బాత్ రూమ్ లో వంట చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఆమెకు ఒక చిన్న రూము అది పెంకుటిల్లు అది కోతుల బెడదతో పెంకులులేచిపోయి ధ్వంసం అయిపోయింది. వర్షం కురిస్తే ఎప్పుడు కూలుతుందో అని భయానికి వదిలేసి దిక్కు దోచక బాత్ రూములో వంటచేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఇటీవల ప్రభుత్వం అందజేసే ఇందిరమ్మ ఇల్ల పంపిణీలో స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు మంజూరు చేయలేదు. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్నా ఇల్లు మాత్రం మంజూరు కాలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి కాని పేదల బ్రతుకులు మాత్రం మారడంలేదని, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పలువురు కోరారు.

# నాగార్జున పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

**వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున**

**అనుమతి లేకుండా పేరు, వాయిస్ వాడొద్దని హైకోర్టు కఠిన ఆదేశాలు**

**ఏఐ, డీప్‌ఫేక్‌లతో దుర్వినియోగానికి పాల్పడితే చర్యలని హెచ్చరిక**

హైదరాబాద్,

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన వ్యక్తిగత హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం కీలక మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీలను ఉపయోగించి తన పేరు, స్వరం, ఫొటోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకోవడాన్ని సవాల్ చేస్తూ నాగార్జున ఈ పిటిషన్ దాఖలు చేశారు.జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. నాగార్జున నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఆయన పేరును గానీ, స్వరాన్ని గానీ ఎలాంటి వాణిజ్య ప్రకటనల కోసం ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్స్ వంటి టెక్నాలజీల ద్వారా నాగార్జున గుర్తింపును దుర్వినియోగం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సెలబ్రిటీల హక్కుల పరిరక్షణకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.విచారణ సందర్భంగా నాగార్జున తరఫున సీనియర్ న్యాయవాదులు ప్రవీణ్ ఆనంద్, వైభవ్ గాగ్గర్, వైశాలి మిత్తల్ వాదనలు వినిపించారు. 95 చిత్రాల్లో నటించి, రెండు జాతీయ పురస్కారాలు అందుకున్న నాగార్జునకు సోషల్ మీడియాలో భారీగా అభిమానులు ఉన్నారని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.